క్లుప్తంగా

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

● జిల్లా మలేరియా అధికారి తుకారాం



నిజామాబాద్‌నాగారం: ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి తుకారాం రాథోడ్ సూచించారు. జిల్లాలో డెంగీ, మలేరియా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాలను శనివారం పరిశీలించారు. వినాయక్‌నగర్‌లో పలు కాలనీల్లో పరిశీలన చేపట్టారు. డెంగీ కేసుల బాధితుల ఇంటికి వెళ్లి పరిసరాలను పరిశీలించారు. ఆయన వెంట అధికారులు, సిబ్బంది ఉన్నారు.

హరీశ్‌రావు ఇంటిపై దాడి అమానుషం

నిజామాబాద్ రూరల్: మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అధికార నివాసంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం అమానుషమని జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే ప్రభుత్వానికి నష్టం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీల్లో సగం మందికి మాఫీ కాలేదన్నారు. ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు రక్షణ కల్పించడం విఫలమైందన్నారు.

ఎస్సైకి సన్మానం



సిరికొండ: సిరికొండ నూతన ఎస్సై ఎల్ రామ్‌ను బీజేపీ గ్రామ నాయకులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. బీజేపీ నాయకులు బాబురావు, గోపి, మారుతి, అజయ్, కిరణ్, ఒడ్డెన్న, వీడీసీ చైర్మన్ జలంధర్, వినోద్, రాజలింగం, రాజగంగారాం, రాజేశ్వర్, రామలింగం, లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం

సిరికొండ: మండలంలోని కొండాపూర్‌లో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులకు శనివారం అన్నదానం నిర్వహించారు. దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ

ఖలీల్‌వాడి: సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఒకటో పీఎస్ పరిధిలో ఉన్న రాంగోపాల్‌పేట్‌లో శనివారం 25 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన కాలనీవాసులను అభినందించారు. ఒక్కొక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రేపటి నుంచి ఆర్యసమాజ్‌లో వేదసప్తాహం

నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని ఆర్యసమాజ్‌లో ఈ నెల 19 నుంచి 25వ తేదీ వరకు వేద సప్తాహ యజ్ఞ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆర్య సమాజ్ ఇందూర్ ముఖ్య సలహాదారుడు దయానంద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు.

సమస్యలపై స్పందించాలి

నిజామాబాద్ రూరల్: ప్రజా విద్యార్థి సమస్యలపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు స్పందించాలని ఏఐకేఎంఎస్, పీడీఎస్‌యూ నాయకులు శనివారం డిమాండ్ చేశారు. కోల్‌కతాలో వైద్య విద్యార్థినిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. నాయకులు ప్రసాద్, మారుతి, మల్లేశ్, విజయ్, సాయిలు పాల్గొన్నారు.

క్రీడాపరికరాల అందజేత



సిరికొండ/ ఇందల్వాయి: సిరికొండ మండలంలోని గడ్కోల్ జెడ్పీహెచ్ఎస్‌కు బాల్కొండకు చెందిన వ్యాపారవేత్త ఏనుగు దయానంద్‌రెడ్డి వివిధ రకాల క్రీడా పరికరాలను శనివారం అందజేశారు. రూ. 50 వేల విలువ గల 50 క్రీడా జెర్సీలు, వాలీబాల్‌లు, నెట్, ఖోఖో పోల్స్‌ను హెచ్‌ఎం శ్రీనివాస్‌కు దాత తరఫున ఆయన ప్రతినిధులు అందజేశారు. వీడీసీ చైర్మన్ రవీందర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ గంగారాం, మాజీ ఉపసర్పంచ్ రవీందర్, పీడీ నవీన్, ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు ప్రముఖ పారిశ్రామికవేత్త ఏనుగు దయానంద్‌రెడ్డి క్రీడా పరికరాలను అందజేసినట్లు హెచ్‌ఎం శ్రీధర్ తెలిపారు. వీడీసీ అధ్యక్షుడు అశోక్, సభ్యులు, మాజీ ఉపసర్పంచ్ నవీన్ గౌడ్, ఉపాధ్యాయుడు రాజ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

నిజామాబాద్ నాగారం/ నిజామాబాద్ రూరల్/ నిజామాబాద్‌అర్బన్/ డిచ్‌పల్లి/ ధర్పల్లి: కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై హత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు, సిబ్బందిన నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో శనివారం ఓపీ సేవలను బంద్ చేశారు. అత్యవసన సేవలను కొనసాగించారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నాచౌక్‌లో నిరసన తెలిపారు. వెల్‌నెస్ సెంటర్ ఆధ్వర్యంలో వైద్యులు, ఉద్యోగులు కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. నగరంలోని మెడికవర్ ఆస్పత్రి, మనోరమ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ప్రగతిశీల మహిళా సంఘం, నగర కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ చౌరస్తాలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దిష్టిబొమ్మను ఏబీవీపీ నాయకులు దహనం చేశారు. దాడులను ఆపలేకపోతున్న సీఎం మమతా బెనర్జీ వెంటనే తన పదవీకి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



డిచ్‌పల్లి సీహెచ్‌సీ వద్ద నిరసన తెలుపుతున్న వైద్య సిబ్బంది

డిచ్‌పల్లి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం(సీహెచ్‌సీ), ప్రభుత్వ యునానీ, ఆయుర్వేద ఆస్పత్రుల వైద్యులు, సిబ్బంది నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. బర్దిపూర్ శివారులోని తిరుమల మెడికల్ ఇన్‌స్టిట్యూట్, డెంటల్ కాలేజ్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేపట్టిన నిరసనకు ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మద్దతు తెలిపారు. ధర్పల్లి సీ హెచ్‌సీ ఆస్పత్రి ఎదుట వైద్యులు, సిబ్బంది ధర్నా చేపట్టి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.



తిరుమల డెంటల్ కాలేజ్ ఎదుట..



జిల్లా ఆస్పత్రిలో వైద్యులతో ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత



ధర్పల్లిలో నిరసన తెలుపుతున్న వైద్యులు



ధర్నా చౌక్ వద్ద డెంటల్ వైద్యులు



మెడికవర్ ఆస్పత్రి ఎదుట నిరసన తెలుపుతున్న వైద్యులు, సిబ్బంది



వెల్‌నెస్ సెంటర్ ఆధ్వర్యంలో..



నగరంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



మమతా బెనర్జీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

వ్యవసాయ రంగానికి పెద్దపీట



రైతులకు కొత్త రుణాలు అందజేసిన చైర్మన్



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న చైర్మన్

మోపాల్: కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ, విద్య, వైద్యరంగాలకు పెద్దపీట వేస్తోందని వేస్తుందని, బడ్జెట్‌లోనూ ఆయా రంగాలకు అధిక కేటాయింపులు చేసిందని డీసీసీబీ డైరెక్టర్, బోర్గాం(పి) సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం బోర్గాం(పి)లోని సొసైటీలో రుణమాఫీ పొందిన 53 మంది రైతులకు కొత్తగా రూ.29.50లక్షల వరకు పంట రుణం చెక్కులను అందజేశారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని, రుణమాఫీ కాని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ జయకృష్ణారెడ్డి, డైరెక్టర్లు, నాయకులు మహేందర్‌రెడ్డి, సాయిబాబా, సడక్ శేఖర్, సుభాష్, అశోక్, అనిల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కామర్స్ మోహన్, తాడెం రైతులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



మోపాల్: పీఆర్టీయూ టీఎస్ మోపాల్ మండల నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎం రవీంద్రకుమార్, ప్రధానకార్యదర్శిగా దేవదాస్, అసోసియేట్ అధ్యక్షుడిగా గోపాల్, కార్యదర్శిగా రాజ్‌మల్లయ్య, మహిళా ఉపాధ్యక్షురాలిగా భారతి, మహిళా కార్యదర్శిగా సునీత ఎన్నికయ్యారు. అంతకుముందు మోపాల్‌లో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పొద్దుటూరి మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్ గౌడ్, నాయకులు అమ్దాపూర్ సాయిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామమందిర నిర్మాణంలో వీహెచ్‌పీది కీలకపాత్ర

సుభాష్‌నగర్: అయోధ్యలో రామమందిర నిర్మాణంలో విశ్వహిందూ పరిషత్ కీలకపాత్ర పోషించిందని వీహెచ్‌పీ ప్రాంత సహ కార్యదర్శి గణపురం రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్ ఏర్పడి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నగరంలోని శివాజీనగర్‌లో ఉన్న మున్నూరుకాపు సంఘంలో వీహెచ్‌పీ హిందూ బంధువుల ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ ఏర్పాటుకు ఆవశ్యకత, అందుకుగల కారణాలను రాజేశ్వర్‌రెడ్డి వివరించారు. లవ్ జిహాద్ నుంచి అనేక మంది యువతులకు వీహెచ్‌పీ అండగా నిలిచిందన్నారు. హిందువుల రక్షణకు వీహెచ్‌పీ అండగా ఉంటుందని, హిందువులంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో విభాగ్ కార్యదర్శి తమ్మల కృష్ణ, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ ఠాకూర్, గాజుల దయానంద్, రెబ్బ ఆనంద్, దాత్రిక రమేశ్, కొడిమెల శ్రీనివాస్, రాంప్రసాద్ చటర్జి, అఖిల్, సురేష్, ఝాన్సీ, పాతూరి మహేశ్, యెండల సాయి, ప్రశాంత్, నికేశ్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రాంత సహ కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి

సీపీకి వినతి

ఖలీల్‌వాడి: నందిపేట్ మండలంలోని తల్వేద గ్రామానికి చెందిన గ్రామస్తులు సీపీ కల్మేశ్వర్‌ను కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు. వ్యవసాయ భూములకు దారి ఇవ్వకుండా అడ్డుకుంటున్న సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలి



నిజామాబాద్ రూరల్: మండలంలోని సారంగపూర్ చక్కెర పరిశ్రమను వెంటనే తెరిపించాలని చెరుకు ఉత్పత్తిదారుల సంఘం కన్వీనర్లు ఆకుల పాపయ్య, సిర్ప నాగయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని అర్సపల్లిలో అఖిలభారత రైతు కూలీ సంఘం, చెరుకు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో వేల్పూర్ భూమయ్య, మచ్చర్ల నాగయ్య, పృథ్వీరాజ్, నాయక్‌వాడి నర్సయ్య, పెద్ద హనుమాండ్లు, దేశెట్టి సాయిరెడ్డి, తడకల కృష్ణాగౌడ్, అగు ఎర్రన్న, అగ్గు చిన్నయ్య, బన్నీ, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్, కొట్టె గంగాధర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు



అర్సపల్లిలో పనులను పరిశీలిస్తున్న కమిషనర్



గోల్ హనుమన్ జోన్ కార్యాలయంలో..

నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో కార్పొరేషన్ కమిషనర్ మకరంద్ శనివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఉదయం అర్సపల్లి రైల్వే గేట్ గ్రావెల్ పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించి త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గోల్‌హనుమాన్ జోన్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. మోపాల్ వాటర్ సప్లై ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించారు. ఫిల్టర్ బెడ్‌ను ఎప్పటికప్పుడు శుభ్రపర్చాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ప్రశాంతంగా కొనసాగిన బంద్



ధర్పల్లి: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ మండలంలో శనివారం హిందూ సంఘాల పిలుపుమేరకు ప్రజలు బంద్ పాటించారు. హోటళ్లు, వ్యాపార సముదాయాలు, పలు దుకాణాల నిర్వాహకులు స్వచ్ఛందంగా బంద్ చేశారు.

వాహనదారులు హెల్మెట్ ధరించాలి

ఖలీల్‌వాడి/ మోపాల్/ సిరికొండ: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోలీసులు సూచించారు. జిల్లా కేంద్రంతో పాటు మోపాల్, సిరికొండ మండలాల్లో ఎస్సైలు వాహనదారులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. నగరంలోని వినాయక్‌నగర్‌లో ఎస్సై శ్రీకాంత్, మోపాల్ మండలంలోని కులాస్‌పూర్‌లో ఎస్సై యాదగిరిగౌడ్, సిరికొండ మండలంలోని రావుట్ల, నర్సింగ్‌పల్లి గ్రామాల్లో ఎస్సై ఎల్ రామ్ ఆధ్వర్యంలో హెల్మెట్ల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



డిచ్‌పల్లి: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ఆరోగ్య విస్తరణాధికారి వై శంకర్ సూచించారు. మండలంలోని గొల్లపల్లిలో శనివారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. నీటి కలుషితం వల్ల టైఫాయిడ్, కలరా, డయేరియా, దోమల వల్ల మలేరియా, డెంగీ, చికున్ గున్యా లాంటి వ్యాధులు వస్తాయన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రోగులకు ఉచిత రక్తపరీక్షలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటా తిరిగి జ్వరం సర్వే చేపట్టారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త సిబారాణి, ఆశా కార్యకర్తలు స్వప్న, రుక్సానా, రేణుక తదితరులు పాల్గొన్నారు.

యోగా సాధనతో మానసిక ఆరోగ్యం

● అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్ రూరల్: యోగా సాధనతో మానసిక, శారీరక ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బస్వాగార్డెన్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి చాంపియన్ షిప్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. తనువు, మనస్సు, ఆత్మను ఏకం చేసేదే యోగా అని అన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రతిభా పురస్కారాలు, మెడల్స్ అందించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య, రాంచందర్, రాంరెడ్డి, కిషన్, ప్రభాకర్, బాల శేఖర్, సంగీత, సాయిలు, భూమా గౌడ్, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

బాధితులకు వరం సీఎంఆర్‌ఎఫ్

● రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

మోపాల్: మెరుగైన వైద్యం చేయించుకోలేని బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ వరం లాంటిదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. నగర శివారులోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధానకార్యదర్శి గడ్కోల్ భాస్కర్‌రెడ్డి, నాయకులు జైడి చిన్నారెడ్డి, ఎల్లయ్య, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

పాఠశాలల్లో రక్షా బంధన్ వేడుకలు



ఫ్యూచర్‌లైన్ పాఠశాలలో రాఖీలు కడుతున్న విద్యార్థినులు



శ్రీవిద్య పాఠశాలలో..

నిజామాబాద్‌అర్బన్/ ధర్పల్లి/ సిరికొండ: జిల్లాలోని పలు పాఠశాలల్లో శనివారం రక్ష బంధన్ కార్యక్రమాలు చేపట్టారు. సోమవారం రక్షాబంధన్‌ను పురస్కరించుకొని పలు పాఠశాలల్లో విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టారు. జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న ఫ్యూచర్‌లైన్ పాఠశాలలో రాఖీ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు ప్రియాంక, స్వప్న, లత, సుమలత, శ్రీలత, గౌతమి, సంధ్య, జమున తదితరులు పాల్గొన్నారు. వాగ్దేవి కళాశాలలో విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టారు. కళాశాల కరస్పాండెంట్ సుజన్ రక్షాబంధన్ గురించి వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ధర్పల్లి మండలంలోని దుబ్బాక గ్రామంలో ఉన్న శ్రీవిద్య పాఠశాలలో రాఖీ వేడుకలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సాయికృష్ణ, పాఠశాల చైర్మన్ గంగాధర్, ఉపాధ్యాయులు మమత, లత, రాధా, ఇందిరా, శిరీష తదితరులు పాల్గొన్నారు. సిరికొండ మండల కేంద్రంలోని కిడ్స్‌పార్క్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు చేపట్టారు. కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్, హెచ్‌ఎం ఆసిఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సిరికొండ కిడ్స్‌పార్క్ పాఠశాలలో..

రక్షాబంధనం సామాజిక కార్యక్రమం

సుభాష్‌నగర్: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నిర్వహించే సామాజిక కార్యక్రమం రక్షాబంధనం అని ప్రముఖ వేద పండితులు వేలేటి పశుపతి, ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యకారిణి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాత్రి నగరంలోని జనార్దన్ గార్డెన్‌లో రక్షాబంధన్ ఉత్సవాలను ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నగర కార్యవాహ అరుగుల సత్యం, సహ కార్యవాహ సుమిత్ తదితరులు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్స్‌డ్	140
	(కిలోకు)	లైవ్	100
స్కిన్‌లెస్	180	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,200	వెండి (కిలో)	86,800
22 క్యారెట్స్	67,525		– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	35	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	30	60	దోసకాయ	20	40
దొండకాయ	30	60	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	60	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	30	50
పాలకూర	50	70	కరివేపాకు	50	70
మెంతికూర	50	80	చామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	70	90	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) - 10.25, 4.30, 10.35; మిస్టర్ బచ్చన్(తెలుగు)-1.30,7.35
స్క్రీన్-2	స్త్రీ-2(హిందీ)- 10.30; తంగలాన్(తెలుగు)-1.30,7.35; ఆయ్(తెలుగు)-4.35,10.35
స్క్రీన్-3	మిస్టర్ బచ్చన్(తెలుగు)- 10.20, 10.40; డబుల్ ఇస్మార్ట్ (తెలుగు)-1.25, 7.30; స్త్రీ-2(హిందీ) - 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డబుల్ ఇస్మార్ట్(తెలుగు)-9.00, 7.05; మిస్టర్ బచ్చన్(తెలుగు)-12.25, 10.30; స్త్రీ-2(హిందీ)-3.50
స్క్రీన్-2	మిస్టర్ బచ్చన్(తెలుగు)-9.10, 7.15; డబుల్ ఇస్మార్ట్(తెలుగు)-12.35, 10.40; కమిటీ కుర్రోళ్ళు(తెలుగు)- 4.00
స్క్రీన్-3	స్త్రీ-2(హిందీ)-9.50,1.05,10.40; ఖేల్ ఖేల్ మెయిన్(హిందీ)- 4.20; తంగలాన్(తెలుగు)-7.20
స్క్రీన్ -4	తంగలాన్(తెలుగు)-9.30, 12.50, 4.10, ఆయ్(తెలుగు)-7.30; వేదా(హిందీ)- 10.35
దేవి	కమిటీ కుర్రోళ్ళు - 11.15 , 2.15; ఆయ్ (తెలుగు)-6.15,9.15
నటరాజ్	స్త్రీ-2(హిందీ)
విజయ్	మిస్టర్ బచ్చన్(తెలుగు)
లలితామహల్	డబుల్ఇస్మార్ట్(తెలుగు)